# Internship Selections by HP in the Department of Computer Science

తేది:16.10.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం నందు అగస్త్య ఫౌండేషన్ మరియు హెచ్.పి. కంపెనీ సంయుక్తంగా "IOT on Agriculture in Kuppam" ప్రాజెక్టులో భాగంగా పిజి ఆఖరి సంవత్సరం ఎమ్మెస్సీ, ఎమ్.సి.ఎ విద్యార్థినీ విద్యార్థులకు ఆరు నెలల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు.

ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా రాత పరీక్ష మరియు ముఖాముఖీ నిర్వహించారు. ఈ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కు పలువురు విద్యార్థినీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఆరఖు నెలల కాలానికి వేతాన్ని హెచ్.పి కంపెనీ వారు నెలనెలా అందజేస్తారు. ఎంపికైన విద్యార్థులను వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు, రిజిస్ట్రార్, కంప్యూటర్ సైన్స్ డీన్ ఆచార్య టి.అనురాధ గారు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.వి.కిరణ్‌కుమార్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.కేశవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

